మత్స్య శాఖ జేడీని విధుల నుంచి తొలగించాలి

ఏపీ మహిళా సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర - పెదగంట్యాడ: మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ లాల్ ముహమ్మద్‌ను విధుల నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ జాతీయ మహిళా సమాఖ్య విశాఖ జిల్లా అధ్యక్షులు కె. వంజాక్షి డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం కొత్త గాజువాక మార్కెట్ వద్ద ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టి మాట్లాడారు. ఈ నెల 9న మత్స్య శాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న బాధితురాలని జేడీ లైంగికంగా వేధించడంతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని, వెంటనే అతడ్ని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితురాలు ఎవరి కైనా చెబితే ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి పి.పద్మ, పి.గాయత్రి, నూకాలమ్మ, మహిళా సమైక్య నాయకులు పాల్గొన్నారు.

రూ.1.24 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - కె.కోటపాడు: వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి నేటి వరకు ఎక్కడ అభివృద్ధికి కొదవ లేకుండా ప్రజలకు మౌళిక సదుపాయాలు అందుబాటులో తెస్తున్నామని, అదేవిధంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేస్తున్న ప్రభుత్వం తమదేనని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. మండలంలోని వారాడ గ్రామపంచాయతీ శివారు ఎడ్లవానిపాలెంలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనం, ప్రహరీ శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్క రించారు. అలాగే వారాడ - ఆర్.వై.అగ్రహారం నుండి యడ్లవాని పాలెం వరకు 1.12 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న 650 మీటర్ల సిసి రోడ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి మాటా నెరవేర్చాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జి.మాడుగుల: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగులలో బుధ వారం జరిగిన వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత సంబ రాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2,756 మంది డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు నాలుగో విడత కింద 18 కోట్ల రూపాయలను పంపిణీ చేశారు. జన్మభూమి కమిటీలు మాదిరిగా కాకుండా రూపాయి లంచం లేని అవినీతి రహిత, పారదర్శక పాలనను జగన్మోహన్ రెడ్డి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిముడు రాంబాబు, పార్టీ మండలాధ్యక్షులు నర్మని మత్స్య కొండంనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, లువ్వా సింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, గెమ్మెలి సర్పంచ్ సీదరి కొండబాబు, సొలభం ఎంపీటీసీ కూడా చిన్నారావు, సర్పంచ్ కొండపల్లి సుబ్బలక్ష్మి, సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు పాల్గొన్నారు.

విశాఖ నగరాభివృద్ధికి పోర్టు సహకారం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖ పట్నం: విశాఖపట్నం పోర్టుతో పాటు విశాఖపట్నం నగర అభివృద్ధి, సుందరీకరణకు విశాఖపట్నం పోర్టు కట్టుబడి ఉందని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అంగముత్తు తెలిపారు. విశాఖపట్నం పోర్టు సుమారు 30 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ వైజాగ్ పోర్టును బుధవారం ఆయన కాన్వెంట్ కూడలి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టు చైర్ పర్సన్ మాట్లాడుతూ విశాఖ నగరం అన్ని విభాగాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని కితాబునిచ్చారు. పోర్టు అభివృద్ధిలో భాగస్వాములైన స్థానిక అధికార యం త్రాంగం, సిటి పోలీస్‌లను చైర్ పర్సన్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, నగర పోలీస్ కమీషనర్ ఏ.రవిశంకర్, పోర్ట్ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, పిఎస్ఎల్ స్వామి, చీఫ్ విజిలెన్స్ అధికారి, పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి

విశాలాంధ్ర - అరకులోయ: వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్.పి.ఆర్.డి రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఎన్‌పిఆర్‌డి అరకు నియోజకవర్గం సమావేశం బుధవారం స్థానిక గిరిజన సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 లక్షల మంది వికలాంగులు కష్టాల్లో ఉన్నారని, వికలాంగుల చట్టం - 2016 అమలు కాకపోవడంతో భద్రత కరువైందని, సంక్షేమ పథకాల్లోనూ పాలకులు కోతపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల చట్టాన్ని, పథకాలను నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న రూ.3000 పింఛనును రూ.6000కు పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల బస్సు సర్వీసుల్లో వికలాంగులు ఉచితంగా ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని, బడ్జెట్‌లో ఐదు శాతం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న ఇళ్లు, ఇళ్ల స్థలాల్లో ఐదు శాతం రిజర్వేషన్‌ను విధిగా అమలు చేయాలని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం అరకు ప్రాంత నాయకులు పి.బాలకృష్ణ, వెంకటరావు, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

భక్తుడు ఇచ్చిన ఫిర్యాదులపై చర్యలేవి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి భక్తులు ఇచ్చిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యలు లేవు. దేవస్థానం బస్సు టిక్కెట్ల స్కామ్‌పై ఓ భక్తుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఏ.ఈ.ఓ, ట్రాన్స్ పోర్ట్ డిఈ బస్సు టిక్కెట్లు తనిఖీ చేయగా స్కామ్ నిజమని తేలింది. ఈ విషయంపై ఈఓకు ఫిర్యాదు చేయటం సదరు శాశ్వత ఉద్యోగి, మరొకరు పొరుగుసేవ ఉద్యోగి ఇద్దరిని కార్యాలయానికి పిలిపించి విచారణ చేయటం జరిగింది. జరిగిన విషయంపై నిజ నిర్ధారణకు పరిపాలన విభాగం ఏఈఓను విచారణకు ఆదేశించారు. ఇక్కడ కొంతమంది అధికారులు, సిబ్బంది కలసి సదరు విచారణ అధికారిపై ఒత్తిడి తీసుకొచ్చి వారికి నచ్చినట్లు రిపోర్ట్ వ్రాయించు

కున్నారని గుస గుసలు వినిపించాయి. ఆ రిపోర్ట్ కాస్తా సుమారు మూడు నెలల తరువాత మొదటి తప్పుగా పరిగణించి సదరు శాశ్వత ఉద్యోగి ఇంక్రి మెంట్‌ను తీసివేయకుండా సున్నితంగా మందలి ంచారు. ఓ స్థిర వేతనం(ఫిక్స్ డ్ పే) ఉద్యోగిని బెదిరించిన విషయం, ఓ పొరుగు సేవ ఉద్యోగి ప్రదేశం నుండి మరో ప్రదేశానికి మార్చినప్పుడు (ఇంటర్నల్ ట్రాన్స్‌ఫర్) ఇద్దరు సూపరింటెండెంట్‌పై నిందలు వేశారు. ప్రముఖ రాజకీయ నాయకునిచే దేవస్థానం ఉన్నతాధికారికి ఫోన్ చేయించి ఇంటర్నల్ ట్రాన్స్‌ఫర్ చేయడం వలన దేవస్థానంలో ఎంతటి తప్పు అయినా చేయ వచ్చుననే భావన కలిగేలా మరో ఉద్యోగికి దారి చూపినట్లు అయింది.

ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం తానాం గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఉపాధి హామీ పనులు జెడ్పీటీసీ పైలా సన్యాసిరాజు చొరవతో ఇటీవల ప్రారంభమయ్యాయి. సోమవారం ఈ ఉపాధి పనులను జెడ్పీటీసీ, ఎంపీడీవో కీర్తి చందన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఎండలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మహేశ్వరరావు, సచివాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీతం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర - మధురవాడ: జీవీఎంసీ హైస్కూల్ ఎంవిడిఎంసి హైస్కూల్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని బుధవారం ఎంవిడిఎమ్‌సి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వి.శశికుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలన్నారు. ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాధ్యతను మర వకూడదన్నారు. గీతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాఠశాల నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ యూనిట్ 13 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.కె.రఘు, గీతం ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.శ్రీనివావాసరావు, బి.కవిత తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుంది



విశాలాంధ్ర - చింతపల్లి : ప్రభుత్వం ద్వారా తనకు కలిగిన సంక్షేమాన్ని సోషల్ మీడియాలో పంచుకున్న గీతాంజలిని టిడిపి ట్రోల్స్ ద్వారా నీచానికి దిగజారి ఆమె బలవన్మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని చింతపల్లి, జికె వీధి ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారిలు అన్నారు. గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలి అంటూ స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి దార లక్ష్మి లతో కలిసి నినదిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో తనకు చేకూరిన సంక్షేమాన్ని సోషల్ మీడియాలో పంచుకోవడమే గీతాంజలి చేసిన తప్పుగా ప్రతిపక్ష తెదేపా చేసిన దుష్ప్రచారం ఆమె బలవన్ మరణానికి కారణమైందన్నారు. ఆమె పిల్లలిద్దరికీ తలా రూ.10 లక్షల చొప్పున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సాయం ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక పంచాయతీ వార్డు సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



విశాలాంధ్ర - పాయక రావుపేట: మండలంలోని పెంటకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 49 మంది విద్యార్థులకు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేపల తాతాజీ, హెచ్ఎం సూర్యనారాయణ, బొందు జోగిరాజు, చేపల మనోజ్, ఉమా మహేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

15న బహిరంగ సభను విజయవంతం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తరపున డిక్లరేషన్ ప్రకటించేందుకు ఈనెల 15వ తేదీ శు క్రవారం ఉక్కు నగరం తృష్ణా మైదానంలో సాయంత్రం 4 గంటలకు జరిగే బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొంటారని, ఆ బహిరంగ సభలో సీపీఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక పోతిన సన్యాసి రావు భవన్‌లో గాజువాక నియోజక వర్గ సీపీఐ సమితి సమావేశం కె.పోతన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ పరిశ్రమైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఉక్కు పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్, వామపక్ష పార్టీలు పోరాడుతు న్నాయని అన్నారు. ఉక్కులో జరిగే ఈ బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, నాయకులు జె.రామకృష్ణ, జి.ఆనంద్, కె.అచ్యుతరావు, అప్పారీ విష్ణు మూర్తి, పి. దుర్గా రావు, తాండ్ర కనక రాజు, కె.రాజ బాబు, కే.మాధవరావు, సోమేష్, పోలారావు, మహిళా సమాఖ్య నేతలు కె.వనజాక్షి, పిల్లా పద్మ పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఈనెల 15వ తేదీన చేపట్టే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఉక్కు నగరంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు. గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఈ పరిశ్రమ స్థాపనకు భూములు ఇచ్చిన నిర్వాసితుల భూముల విలువను పెంచింది కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడం మనందరి లక్ష్యంగా మారాలని ఆయన కోరారు. రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తమ స్పష్ట మైన వైఖరిని ప్రదర్శించి స్టీల్ ప్లాంట్ రక్షించా లన్నారు. కార్యక్రమంలో సినీ డైరెక్టర్ పి.సత్యారెడ్డి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు, జె.అయోధ్యరామ్, గణపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

డిపాజిట్లు తిరిగి చెల్లించాలి

అగ్రిగోల్డ్ బాధితుల బైక్ ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా డిపాజిట్లు తిరిగి చెల్లించాలని అనకాపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వై.ఎస్.భద్రం, అధ్యక్షులు కరణం మాణిక్యాలరావు మాట్లాడుతూ పది సంవత్స రాలుగా బాధితులు పోరాటం చేస్తున్నా అగ్రిగోల్డ్ యాజమాన్యానికి గాని ప్రభుత్వానికి గాని చలనం లేదని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలో కేసు లతో కోర్టులతో సంబంధం లేకుండా బాధితుల ందరికీ మొత్తం పరిహారం చెల్లిస్తానని, చని పోయిన బాధిత కుటుంబాలకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా పువ్వుల్లో పెట్టి ఇస్తానని వాగ్దానం చేసి ఐదేళ్లు గడిచినా పరిహారం చెల్లించ లేదన్నారు. వందలాది మంది బలవంతపు మరణాలకు, ఆత్మహత్యలకు పూనుకుం టున్నారని ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగా భావించవలసి వస్తుందని హెచ్చరించారు.

అనకాపల్లి సీపీఐ కార్యాలయం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ వన్ బై ట్రాఫిక్ జంక్షన్ మీదుగా తిరిగి ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మొల్లేటి గోపాల రమణ, జెర్రి పోతుల దుర్గారావు, పొలమర శెట్టి శేషు, మజ్జి చినప్పారావు, వై.సూరి బాబు, సిహెచ్ మోహన్‌రావు, కొణతాల శ్రీనివాసరావు, ఈశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొట్నాపల్లి నల్లరాయి క్వారీని తక్షణం నిలిపివేయాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: హుకుంపేట మండలం కొట్నాపల్లి వద్ద నల్ల రాయి క్వారీ నిలు పుదల చేయాలని సీపీఐ బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు క్వారీ వలన నష్టపోతున్న గ్రామలైన చక్రిపుట్టు, సువ్వాపాడు గ్రామాలలో పార్టీ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు చంటిబాబు, రాధాకృష్ణ, అమర్‌లు మాట్లాడుతూ మండలంలో కొట్నాపల్లిలో సర్వేనెంబర్ 120లో 3.99 హెక్టార్లలో రోడ్లు, భవన నిర్మాణానికి సంబం ధించిన చిప్స్‌కు 2021 డిసెంబర్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన బానోతు రవీందర్‌కు 10 సంవత్సరాలు లీజు ఇవ్వడం జరిగిందని, అయితే గతంలో కొట్నాపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు క్వారీ వలన ఎటువంటి నష్టం చేకూరదని అనేక మాయ మాటలు చెప్పి అనుమతులు పొందటం జరిగిందని అన్నారు. భారీ ఎత్తున జరుగుతున్న బాంబు బ్లాస్టింగ్‌ల వలన వ్యాధిగ్రస్తులు, చంటి పిల్లలు ఒక్కసారిగా ఉలిక్కి పడి భయభ్రాం తులకు గురవుతున్నారన్నారు. తక్షణమే జిల్లా మైనింగ్ అధికారులు, జిల్లా కలెక్టర్, ఐ.టి.డి.ఏ పి.ఓ. స్పందించి తక్షణమే అనుమతులు రద్దు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన నాయకులు రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు కృష్ణ, నాయుడు, బాలు, సదానందం, రవి, శ్రీను పాల్గొన్నారు.

రూ.5.80 కోట్లతో జాకరగుడ వంతెన ప్రారంభం

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలోని కంద్రుం పంచాయతీ ఆంధ్ర ఒడిశా సరిహద్దు గోరాపూర్‌కు ఆనుకుని ఉన్న జాకరగుడ గెడ్డలో నిర్మించిన వంతెనను ఎంపీపీ బాక ఈశ్వరి, జడ్పీటీసీ సభ్యు రాలు చటారి జానకమ్మలు బుధవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈ వంతెనతో గిరిజన ప్రజలకు రహదారి కష్టాలు తీరినట్లేనని చెప్పారు. అరుకు ఎమ్మెల్యే ఫాల్గుణ వంతెన ప్రారంభో త్సవానికి హాజరు కావాల్సి ఉండగా అనివార్య కారణాలతో ఆయన హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆనంద రావు, లలిత, సర్పంచ్ హరి, పీఏసీఎస్ ఇన్‌చార్జి మొద్దు, ఎంపీటీసీ సభ్యులు విజయ్, రామారావు, పద్మ, వైసీపీ మండల అధ్యక్షుడు మల్లే శ్వరరావు, మండల కార్యదర్శి వినోద్, పోతంగి ఉప సర్పంచ్ జగ్గు నాయుడు, మాజీ అధ్యక్షుడు గోపాల్, వైసీపీ నాయకులు కృష్ణారావు, సింహాచలం పాల్గొన్నారు.

బీపీ కల్లాలు రోడ్డు పనులుకు మోక్షం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం బంటుపల్లి వారి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సుమారు 800 మీటర్లు రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కాలనీ నుండి చందకవారి కల్లాల వరకు ఈ రోడ్డుకు జిల్లా పరిషత్ నిధుల నుంచి 4 లక్షలు, మండల పరిషత్ నిధుల నుండి 2 లక్షలు, పంచాయతీ నుండి 2 లక్షలు మొత్తంగా 8 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించినట్లు, 3 రోజుల్లో రోడ్డు పనులు మొత్తం పూర్తి చేస్తామని ఇంజనీర్ అసి స్టెంట్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు, శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్ కోరాడ అచ్యుత, రాంబాబు, కోన అప్పలరాజు, మీసాల శ్రీను, శివ, సత్యనారాయణ, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కష్టపడి పనిచేసే తత్వం కలిగి ఉంటే ప్రగతికి మార్గం సుగమం అవుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు, ఆచార్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ లక్ష్యాలను స్థిరపరచుకోవడం, నిత్యం వాటిని సాధించే దిశగా చేసే ప్రయత్నం భవిష్యత్తులో ఎంతో ఉన్నత ఫలితాన్ని అందిస్తుందన్నారు. అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్ ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి విద్యార్థుల ప్రతిభను, ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఎస్. అరుణ, ఆచార్య పి.వి శ్రీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రహదారి పనులు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలో గల దారేల పంచాయతీ పెద్దపాడు జంక్షన్ నుండి కొడపుట్ గ్రామం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర పంచాయతీ రాజ్ శాఖ 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి మెటల్ వేసి అసంపూర్తిగా వదిలేశారు. కాంట్రాక్టర్ అసంపూర్తిగా విడిచిపెట్టడంతో రహదారి కష్టాలు తీరడం లేదని వాపోయారు. ఎందుకు ఆగిపోయిందో తెలియని పరిస్థితి ఉంది.

ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి పెద్దపాడు జంక్షన్ నుండి కోడాపుట్టు ఆగిపోయిన రహదారి నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మతంతో ముడిపడిన సిటిజన్ షిప్ చట్టం నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర - గాజువాక: 2019 పౌరసత్వ సవరణ చట్టం తక్షణమే నిలుపుదల చేయాలని, మత వివక్ష లేని పౌరసత్వం అమలు చేయాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. బుధవారం ఉక్కునగరం గాంధీ పార్కులో జరిగిన నిరసన ప్రదర్శనలో వెంకటరావు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన సీఏఏ చట్టం ప్రకారం పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌ల నుండి వలస వచ్చిన హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, పార్శీలకు మాత్రమే భారతీయ పౌరసత్వానికి అర్హులుగా పేర్కొంటూ ముస్లింలను విస్మరించడం ఒక మతం వారి పట్ల వివక్ష కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వమే ప్రజలను మతాలవారిగా విడగొట్టి, ప్రజల్లో విద్వేషాలు రగిలించి ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందేం దుకు బిజెపి పన్నిన కుట్ర ఈ నోటిఫికేషన్‌లో దాగి ఉందన్నారు. బూల భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బూసి పరమేశ్వరి, పిలక అప్పల రెడ్డి, తూఫాన్ బీరువా, రమణమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతాలు :
పాడేరు, కొయ్యూరు
సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి
7989138129,7386603589

డయల్ యువర్ కలెక్టర్‌తో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఓటరు నమోదు, చిరునామా మార్పు, గుర్తింపు కార్డు పొందుట, పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవడం లాంటి సందేహాల నివృత్తి చేసే నిమిత్తం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ - ఓటరు హెల్ప్ లైన్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. తొలి రోజు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 19 మంది ఫోన్లు చేసి వారి సమస్యలను తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, కలెక్టరేట్ ఏవో, ఎన్నికల విభాగం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఫోన్ ఇన్ ద్వారా స్వయంగా ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను సావధానంగా విని పరిష్కార మార్గాలను చూపారు. ప్రజలు 0891 - 2590100 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చుని కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు.

డిజిటల్ లైబ్రరీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండల కేంద్రమైన అచ్యుతా పురంలో నూతనంగా నిర్మించిన డిజిటల్ లైబ్రరీ భవనాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంద్రపు విమలానాయుడు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, కో జెడ్పీటీసీ నర్మాల కుమార్, ఎంపీడీవో సురేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, ఎంపీటీసీలు లాలం శ్రీను, శనివాడ జువ్వాలానాయుడు, సర్పంచ్ మోటూరు సంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట వెంకటేష్, బలిరెడ్డి శ్రీను అధికారులు తదితరులు ఉన్నారు.

రేఖా నెం. 21/2023 తేది 13.03.2024 గ్రామ పంచాయతీ కార్యాలయం, పాయకరావుపేట

టెండరు నోటీసు

విశాఖ జిల్లా, పాయకరావుపేట మండలం, పాయకరావుపేట గ్రామ పంచాయతీలో 2024-2025 ఆర్థిక సంవత్సరంనకు ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు ప్రకారం గ్రామ పంచాయతీకి అవసరమగు సామగ్రిని వారి సొంత ఖర్చులతో గ్రామ పంచాయతీకి చేరవేసి పంచాయతీ నిధుల లభ్యతనుబట్టి సదరు చెల్లింపులు పొందుటకు తేది శుక్రవారం ఉదయం 11.00 గం.ల నుండి 1.00 వరకు మాత్రమే గ్రామ పంచాయతీలో గల టెండరు బాక్సులో వేయవలెను. సదరు గం.1.00 తదుపరి టెండరు నిరాకరించబడును. అదేరోజు గం. 3.00 ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు
1	2024-25 ఆర్థిక సంవత్సరమునకు ప్రజారోగ్య పారిశుధ్య సామగ్రిని సరఫరా చేయుటకు	5,000/-
2	2024-25 ఆర్థిక సంవత్సరమునకు మంచినీటి సరఫరా సామగ్రిని సరఫరా చేయుటకు	5,000/-
3	2024-25 ఆర్థిక సంవత్సరమునకు విద్యుత్ వీధి దీపాలు సామగ్రిని సరఫరా చేయుటకు	5,000/-

షరతులు:-
1. సదరు టెండరుదారుడు శ్రీ జిల్లా కలెక్టరు వారి నుండి అధీకృత డీలరుగా గుర్తింపు పొందివుండవలెను.
2. గ్రామ పంచాయతీకి సరఫరా చేసిన సామగ్రి నాణ్యత పరిమాణములు తగ్గకుండా సరఫరా చేయవలెను. అట్లు నాణ్యతా లోపము కనుగొనబడిన యెడల సదరు టెండరు రద్దు చేయు అధికారము కింది సంతకందారునికి గలదని తెలియజేయడమైనది.
3. గ్రామ పంచాయతీకి సరఫరా చేయవలసిన సామగ్రిని సొంత ఖర్చులతో చేరవేయవలెను.
4. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి సదరు చెల్లింపులు జరుపబడును.

గమనిక: పై నెం.1 నుండి 4 వరకు గల వారికి గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెక్కు రూపేణా పేమెంటు చేయబడును. తదుపరి కాంట్రాక్టరుదే బాధ్యత.

(సం) జె.చంద్రశేఖర్,
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ - పాయకరావుపేట

గాజువాకపై మంత్రి గుడివాడ గురి...!

తిప్పల నాగిరెడ్డికి తప్పని భంగపాటు
వైసీపీలో మొదలైన వర్గ పోరు
మంత్రి అమర్ అభ్యర్థిత్వాన్ని
వ్యతిరేకిస్తున్న నాగిరెడ్డి వర్గీయులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక నియోజకవర్గంపై మంత్రి అమర్నాథ్ గురి పెట్టారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచే నియోజకవర్గ మార్పుపై కసరత్తు మొదలుపెట్టిన మంత్రి అమర్నాథ్ అధిష్టానం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి చెక్ పెట్టేలా వ్యూహం రచించారు. నాగిరెడ్డికి ఆయన కుమారులకు సీటు దక్కకుండా చక్రం తిప్పిన గుడివాడ అమర్నాథ్ తనకు మళ్లీ అనకాపల్లి వద్దంటూ వార్తల్లోకి వచ్చారు. కార్యకర్తలని, ప్రజల్ని దారి మళ్లించేలా ఎలమంచిలిపై కన్నేసినట్లు గాజువాకపై ఊసు లేకుండా ప్రచారం చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో గాజువాక నుండి పోటీ కోసమే గురిపెట్టినట్లు తాజాగా గాజువాక నియోజకవర్గం సమన్వయకర్తగా వైసిపి అధిష్టానం ప్రకటనతో పార్టీ వర్గాల నేతలకు, కార్యకర్తలకు, ప్రజలకు అర్థమయిపోయింది. నాగిరెడ్డికి ఈసారి టికెట్ ఇచ్చేది లేదని అధిష్టానంతో చెప్పించిన అమర్ క్రమంగా నియోజకవర్గ సమన్వయకర్తల మార్పునకు శ్రీకారం చుట్టారు. తొలి నుండి గాజువాక నియోజకవర్గంపైనే గురిపెట్టిన మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ఆఖరి నిమిషంలో గాజువాక సీటు దక్కింది. అనకాపల్లి నియోజకవర్గం నుంచి తప్పించిన అమర్నాథ్‌ను ఇన్ని రోజులు నియోజకవర్గం లేకుండా, సీటు కేటాయించకుండా గాల్లో ఉంచిన వైసీపీ అధినేత జగన్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఆఖరి నిమిషంలో గాజువాక అభ్యర్థి మార్పు చేపట్టి అమర్నాథ్‌కు కేటాయించారు. గాజువాక అభ్యర్థిత్వంలో ఇప్పటికే ఇద్దరు అభ్యర్థులను మార్చిన వైసిపి అధిష్టానం మూడో నియోజకవర్గ సమన్వయకర్తగా మంత్రి గుడి వాడ అమర్నాథ్‌ను నియ మిం చడంపై సర్వత్ర చర్చనీయాం శమైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కాదని 70వ వార్డు కార్పొరేటర్ ఉరికూటి చం దుకు గాజువాక నియోజకవర్గం సమన్వ యకర్త బాధ్యతలు రెండు నెలలు పాటు అప్పగించడం, ఇటీవలే వారం రోజుల క్రితం మళ్లీ చందుని నియో జకవర్గ సమన్వయకర్త బాధ్యతల నుండి తప్పించడం, మళ్ళీ తెరపైకి నగర మేయర్ హరి వెంకట కుమార్ పేరు కూడా వచ్చింది. అనూహ్యంగా ఆఖరి నిమిషంలో మంత్రి అమర్నాథ్‌కు గాజువాక సమన్వయకర్తగా నియమిం చడంతో ఇన్ని రోజులు అమర్‌కు నియోజకవర్గం లేదన్న ప్రచారానికి తెర పడింది. వైసీపీ మైండ్ గేమ్‌లో భాగంగానే సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డిని తప్పించి తాత్కా లికంగా కార్పొరేటర్ ఉరికూటి చందుకి నియోజకవర్గ సమన్వయకర్త బాధ్యతలు అప్పగించినట్లు అప్పగించి, మళ్ళీ తప్పించి ఆఖరి నిమిషంలో అమర్నాథ్ కేటాయి ంచాలని ముందే అధిష్టానం వ్యూహరచన చేసినట్లు తేటతెల్లమవుతుందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. ఈ నియోజకవర్గంలో కాపులు, యాదవులు ఓటర్లు అధికంగా ఉండ దంతో అన్ని పార్టీల అభ్యర్థులు పోటీకి సన్నద్ధమవుతున్నారు. ఇక అధికార వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న తిప్పల నాగిరెడ్డికి మరోసారి ఛాన్స్ లేదని తేల్చి చెప్పేసింది. దీంతో నాగిరెడ్డి ఆయన కుమారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గాజువాకలో రెండు వర్గాలుగా వైసిపి కేడర్ విడిపోయింది. సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డికి కార్యకర్తలు అండగా ఉండగా, తాజాగా మంత్రి అమర్‌కు గాజువాక స్థానం అప్పగిం చడంతో వైసీపీలో వర్గ పోరు అధికమైంది. కచ్చితంగా సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆయన వర్గీయులు అమర్ ఓటమికి పని చేస్తారని, టిడిపి కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాస్ గెలుపునకు స్థానికత్వం తెరపైకి తీసుకువచ్చి గెలిపిస్తారని పలువురు కార్యకర్తలు అభిప్రాయ పడుతు న్నారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులే అధిక శాతంగా ఓటర్లుగా ఉన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు వైఖరిపై తీవ్రంగా మండిపడు తున్న నేపథ్యంలో వామపక్షాలు గాజువాక నుండి పోటీకి సన్నద్ధమవుతున్నాయి. ఇంకోపక్క స్టీల్ ప్లాంట్ ఉద్యమం నిర్వహిస్తున్న ఉద్యోగ, కార్మిక సంఘా లకు సారథ్యం వహిస్తున్న వామపక్ష అభ్యర్థులు కూడా ఇక్కడ పోటీకి సన్నద్ధం అవుతున్నారు. మొత్తానికి రాష్ట్రం లో గాజువాక నియోజకవర్గంపై తీవ్ర ఆసక్తి నెలకొంది.

అమృతంజన్ హెల్త్‌కేర్ ఎలక్ట్రోప్లస్ నూతన ప్రచారకర్తగా రుతురాజ్ గైక్వాడ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అమృతంజన్ హెల్త్‌కేర్, హెల్త్‌కేర్, వెల్‌నెస్ పరిశ్రమలో ప్రసిద్ధి చెందిన పేరు, దాని ఉత్పత్తి శ్రేణికి ఎలక్ట్రో ప్లస్ తక్కువ చక్కెర వేరియంట్, శక్తి స్థాయిలను తిరిగి నింపడానికి మరియు నిర్జలీకరణాన్ని ఎదుర్కోవడానికి రూపొందించిన ఎలక్ట్రోలైట్ పానీయం , అమృతంజన్ ఎలక్ట్రో ప్లస్ కి బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెటర్ రుతురాజ్ గైక్వాడ్‌ను కూడా ప్రకటించారు. ఎలక్ట్రో ప్లస్ ఆరోగ్య స్పృహతో ఉన్న వినియోగదారులకు ప్రాధాన్యతనిస్తూనే ఉంది, చక్కెర లేకుండా రిఫ్రెష్ పానీయాల ఎంపికను అందిస్తోంది.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఈవిఎంల ద్వారా ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలన్న దానిపై అల్లూరి సీతారామరాజు జిల్లా డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ ఓటర్లకు అవగాహన కల్పించారు. బుధవారం డిప్యూటీ కలెక్టర్ కలెక్టర్ వివిఎస్ శర్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద డెమో ద్వారా చూపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల బాబుశాల పంచాయితీ కాండ్రంగివలస మత్స్యపురం గ్రామాలలో పర్యటన చేసి ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.రవికుమార్, వీఆర్‌ఏలు గాసన్న, దేవా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సొంతింటి కల సాకారం

విశాలాంధ్ర - మల్కాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా ప్రతి ఒక్కరికి సొంతింటి కల సాకారమైందని పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. 58వ వార్డ్ పరిదిలో గల గుల్లల పాలెం-2 కుంచుమాంబా కాలనీ సచివాలయం పరిధిలో సచివాలయ ఆవరణలో లబ్ధిదారులకు ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పట్టాల పంపిణీ చేశారు. వార్డు అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు, మండల క్లస్టర్ కన్వీనర్ అంగ రాంప్రసాద్, జె సి ఎస్ క్లస్టర్ ఇంచార్జ్ పిల్లా కన్నబాబు, యువజన విభాగం కన్వీనర్ బర్రి సంతోష్, సీనియర్ నాయకులు గొందేసి పెద్ద సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

14న శ్రీ మరిడి మాంబ అమ్మవారి తీర్థం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మరిడి మాంబ అమ్మవారి తీర్థ మహోత్సవ వేడుక ఈనెల 14 న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు వెల్లడించారు. ఈ మహోత్సవ గోడపత్రికను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువ గ్రామంలో ఆవిష్కరించారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఎడ్ల బండ్ల పరుగు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ నిలవనుంది. ఈ కార్యక్రమంలో పంచాడ అమ్మతల్లి నాయుడు, సతీష్, భీశెట్టి మోదినాయుడు, పొలిమేర వెంకటరమణ , బొడ్డేటి చిన్నయ్య నాయుడు, బొడ్డేటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో టీవీఎస్ ఐక్యూబ్ అమ్మకాలు వృద్ధి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ద్వి, మూడు చక్రాల విభాగంలో ప్రపంచ వ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుప్రసిద్ధ గ్లోబల్ ఆటోమేకర్ టీవీఎస్ మోటర్ కంపెనీ , ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తమ టీవీఎస్ ఐక్యూబ్ సిరీస్ లో 10,000 యూనిట్లకు పైగా అమ్మకాల మైలురాయిని సాధించిందని ప్రకటించింది. టీవీఎస్ ఐ క్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్ల కొనుగోలుపై రూ. 10,199 వరకు ప్రయోజన పథకాన్ని కూడా పొందవచ్చని ప్రకటించింది. దీనితో ఆంధ్రప్రదేశ్ లోని కీలక నగరాల్లో ఐ క్యూబ్ శ్రేణి స్కూటర్ల ప్రారంభ ధర రూ. 135,105 గా ఉంటుంది.

మంత్రి అమర్నాథ్‌కు ఘన స్వాగతం



విశాలాంధ్ర - గాజువాక: గాజువాక నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులై తొలిసారిగా విశాఖపట్నం వచ్చిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు విశాఖ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం లభించింది. 68వ వార్డు వైసిపి ఇన్చార్జ్ గుడివాడ లతీష్ నేతృత్వంలో ఎయిర్ పోర్ట్ నుంచి మంత్రి అమర్నాథ్‌ను ఊరేగింపుగా మిందికి తీసుకువచ్చారు. అక్కడి నుంచి పాదయాత్రగా మంత్రి అమర్నాథ్ కార్యకర్తలు నాయకులు అభిమానులతో కలిసి మింది క్యాంప్ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ కూడా పార్టీ నాయకులు కార్యకర్తలు మింది ప్రజలు వచ్చి అమర్నాథ్ ను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి పెందుర్తి నియోజకవర్గంలో గాజువాక నియోజకవర్గం గాజువాక కూడా ఒక భాగం అని, 1978లో తన తాత మొట్టమొదటి ఎమ్మెల్యేగా పని చేశారని, 1989లో మా తండ్రి గురునాథరావు ఎమ్మెల్యేగా గెలుపొందారని, గాజువాక గడ్డమీద పుట్టిన తాను ప్రజల ఆశీస్సులు తీసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అమర్నాథ్ అన్నారు. మంత్రికి ఆహ్వానం పలికేందుకు వచ్చిన వారిలో కార్యక్రమంలో వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, మలసాల కిషోర్, మల్ల బుల్లిబాబు, రాష్ట్ర ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దిలీప్ కుమార్, అనకాపల్లి వైసిపి పట్టణ అధ్యక్షులు జానకిరామరాజు, జాజుల రమేష్, ఎంపీపీ లక్ష్మీ గున్నయ్య నాయుడు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, ట్రస్ట్ బోర్డు చైర్మన్లు మురళీకృష్ణ, కేఎం నాయుడు, పెద్ది శెట్టి గోవిందు, ఎరుబండి సత్యనారాయణ, గొల్లవిల్లి శ్రీనివాసరావు, బోని శివరామకృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు అద్దాల కృపా జ్యోతి పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



విశాలాంధ్ర - పెందుర్తి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీల పక్షపాతి అని విఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, వైసిపి పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్త అన్నవయంరెడ్డి అజయ్ రాజ్, 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, వైసిపి నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు తదితరులు కొనియాడారు. విఎంఆర్డీఏ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సనపల చంద్రమౌళిని యతిరాజుల నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీలకు అనేక పదవులు ఇచ్చి ఆయా సామాజిక వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బీసీ లందరూ కృతజ్ఞతగా ఉండాలని పిలుపునిచ్చారు. కాగా జీవీఎంసీ 94 వార్డులో స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని యతిరాజులు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన విఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి నిధులు మంజూరుకు వేదికపైనే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చిప్పల చందు, మేడిశెట్టి ఈశ్వరరావు, సంతోష్, గోవింద్ పట్నాయక్, జగదీష్, శంకర్, బొడ్డు దేవుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్ ఫోన్లు అందజేత

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో సుమారు ఏడు సెల్ ఫోన్లు అపహరణకు సంబంధించి అందిన ఫిర్యాదు మేరకు నర్సీపట్నం టౌన్ సిఐ క్రాంతి కుమార్ స్పందించారు. బాధితుల నుంచి ఫిర్యాదులు తీసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు సీఐ క్రాంతి కుమార్ ఆదేశాల ప్రకారం క్రైమ్ టీం ఆ ఫోన్లను ఐడెంటిఫై చేసి సిఐ సమక్షంలో బుధవారం బాధితులకు అప్పగించారు. కార్యక్రమంలో ఎస్సైలు సుధాకర్ ఉమామహేశ్వర పాల్గొన్నారు.

ఇద్దరు మహిళలు మృతి

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ గ్రామంలో ఇద్దరు మహిళలు కొన్ని గంటల వ్యవధిలోనే చనిపోవడంతో విషాదఛాయాలు అలుముకున్నాయి. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చీర్ల శేషారత్నం (60) మంగళవారం చనిపోగా బుధవారం అంత్యక్రియలు చేయడానికి కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. గ్రామస్తులు రాత్రంతా అక్కడే ఉన్నారు. బుధవారం అదే గ్రామంలో గత కొద్ది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న కొండకించంగి లక్ష్మి (100) మరణించటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

చిరుత చర్మం స్వాధీనం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో చిరుతపులి చర్మాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు జిల్లా అటవీ శాఖాధికారి అనంత్ శంకర్ తెలిపారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ విశాఖ యూనిట్ నుంచి వచ్చిన నిఘా ఆధారంగా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచినట్టు, నిందితుల నుండి రెండు వాహనాలను, మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఇద్దరు వ్యక్తులు ఒడిశా నుండి చిరుతపులి చర్మంతో విశాఖకు వచ్చి కాబోయే కొనుగోలుదారులను కనుగొని చివరకు వారిని డీఆర్ఐ ద్వారా గుర్తించి పట్టుకున్నట్టు తెలిపారు.

వైసీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించండి

విశాలాంధ్ర - చింతపల్లి: గడచిన ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం గడపగడపకు సంక్షేమ పథకాలను అందించి, సంక్షేమ పాలన దిశగా అడుగులు వేసిందని ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి అన్నారు. స్థానిక ముతా దారి వీధిలో బుధవారం ఆ వీధికి సంబంధించిన వాలంటీర్ వీరతో కలిసి ఆమె గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చొరవతో గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు చేసిన ప్రభుత్వం వైకాపా అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బాలల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం

విశాలాంధ్ర - మల్కాపురం: బాలలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధిని సాధిస్తుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక క్రాంతి నగర్‌లో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యంలో బాలల హక్కులు, ఆరోగ్యంపై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. బాలలంతా పౌష్టికాహారాన్ని తీసుకో వాలని, ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదవాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, గ్రంథాలయాధికారి అజయ్ కుమార్, అధ్యాపకురాలు బి.శాంతి, ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి పాల్గొన్నారు.

ఆరోగ్య, పోషణపై గ్రామైక్య సంఘ కార్యకర్తలకు శిక్షణ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం మహిళా సమైక్య పరిధిలో వివోఏలకు ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యు ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్టు ఏపీవో వి.ప్రభాకర్ తెలిపారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, గర్భిణీలు బాలింతలు జాగ్రత్తలు, పౌష్టిక ఆహారాలు, కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయడం వారికి శుభ్రతపై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. డిఆర్డిఏ పథక సంచాలకులు ఎం శోభారాణి మాట్లాడుతూ వివోఏలు తాము నేర్చుకున్న అంశాలను చిన్న సంఘాలకు, గ్రామ సంఘాలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు రేణుక శ్రీ, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - హుకుంపేట: పిల్లల తల్లులు పోషణలో తగు జాగ్రతలు తీసుకొని ఆరోగ్యవంతమైన పిల్లలుగా మార్చుకోవాలని శిశు సంక్షేమ శాఖ అల్లూరి జిల్లా పథక సంచాలకులు ఎస్.సూర్యలక్ష్మి పేర్కొన్నారు. మండలంలో రంగశీల, భార పలి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడా కార్యక్ర మంలో ఆమె పిల్లలకు చిరుదాన్యాలతో తయారు చేసిన పదార్థాలు తినిపిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమనిదేవి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే సంక్షేమం

విశాలాంధ్ర - జీకే వీధి: మండలంలోని పెదవలస పంచాయితీ పిల్లిగొంది, సంకాడ పంచాయితి గోవాడ, చిత్త మామిడి, డింగిరాయి, కుమ్మరిపల్లి, సంకాడ కొత్తూరు, చిన్న జడుమూరు, వసువాడ, రింతాడ పంచాయితీ తీముల బంధ తదితర గ్రామాల్లో వైకాపా పాడేరు నియోజకవర్గం సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయడానికి మీరందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోతా దేముడు, మండల కన్వీనర్ పోతురాజు క్రిష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో టిడిపి, జనసేన పొత్తు ఎందుకు....?

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తిరస్కరించిన బిజెపితో టిడిపి, జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడం రాష్ట్రానికి మరింత ద్రోహం చేయడమేనని, ఈ పొత్తు ఎందుకని? సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు ప్రశ్నించారు. బుధవారం విశాఖలో డాబా గార్డెన్స్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం విశాఖ జిల్లా విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తున్నా, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఏవీ విడుదల చేయకపోయినా బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడాన్ని తప్పు పట్టారు. రాష్ట్ర ప్రయోజనాలకోసమే పొత్తుపెట్టుకున్నామని చెబుతున్న చంద్రబాబు ఏమిటా ప్రయోజనాలు వెల్లడిరచాలన్నారు. గత 10ఏళ్లుగా ద్రోహం చేస్తున్న బిజెపిని టిడిపి, జనసేన, వైసిపి పల్లకి మోయడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అరకు పార్లమెంట్ స్థానానికి, అరకు అసెంబ్లీ, గాజువాక అసెంబ్లీ స్థానాల్లో సిపిఎం పోటీ చేస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కొత్తపల్లి లోకనాథం ప్రకటించారు. విశాఖ జిల్లా సిపిఎం పార్టీ విస్తృత స్థాయి సమావేశం డాబాగార్డెన్స్ అల్లూరి సీతా రామరాజు విజ్ఞాన కేంద్రంలో బి.పద్మ అధ్యక్షతన జరిగింది. బిజెపిని దానికి సహకరిస్తున్న రాజ కీయ పార్టీలను ఈ ప్రాంతాల నుండి తరిమికొట్టి సిపిఎం అభ్యర్థులను చట్ట సభలకు పంపేందుకు ప్రజలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్, బొట్టా ఈశ్వరమ్మ, బి.జగన్, కె.ఎం.శ్రీనివాసరావు, జోన్ కార్యదర్శులు డి.అప్పలరాజు, బి.రమణి, ఎం.సుబ్బారావు, పి.పైడిరాజు, పివిఎస్‌బి శ్రీనివాస రాజు, ఎం.రాంబాబు, బి.వెంకటరావు, వి.నరేంద్ర కుమార్, రాజు పాల్గొన్నారు.

పైప్ లైన్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర - పరవాడ: తాడి గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో చెట్లను తొలగించి పైప్ లైన్ నిర్మాణం తగదని రాంకీ యాజమాన్యంపై తాడి గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు. పైప్‌లైన్ నిర్మాణ పనులను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేసారు. బుధవారం ప్రలువురు నేతలతో కలిసి గ్రామస్తులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి నిరసన తెలిపారు. మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ దళాయి నధియా, మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో పైప్‌లైన్ నిర్మాణం అన్యాయం అన్నారు. దీని వలన మరింత కాలుష్యం పెరిగి ప్రజలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అనంతరం అనకాపల్లి డీఆర్వోకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో కోమటి అచ్చిబాబు, జె.మాధవరావు, ముమ్మిన సూరి అప్పారావు, శీలం సూరిబాబు, తాడి గోవిందు, ఎస్.పరమటయ్య, పైడిరాజు, నూకరాజు, సత్తిబాబు, శ్రీను, జె.రాము తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ముగ్గురు మైనర్ బాలికలపై అత్యాచారం కేసులో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష రూ. 12,000 జరిమానా కట్టని పక్షంలో మరో 3 నెలల సాధారణ జైలు శిక్షను విశాఖపట్నం పోక్సో కోర్టు విధించినట్లు ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. జిల్లాలోని నాతవరం మండలం నాతవరం గ్రామానికి చెందిన మైనర్ బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా 2013 ఫిబ్రవరి 6న సాయంత్రం 07:15 గంటలకు నాతవరం పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మూడు రోజుల క్రితం తన రెండవ కూతురు తనకు తెలియజేసిన వివరాల ప్రకారం ముద్దాయి యర్రా సూరిబాబు అలియాస్ గూని సూరిబాబు (58 సంవత్సరాలు) సాయంత్రం తనకు, మరో ఇద్దరు మైనర్ బాలికలకు చాక్లెట్లు, బిస్కెట్లు ఇచ్చి తన ఇంటి మేడ పైకి తీసుకెళ్లి మైనర్ బాలికలను అత్యాచారం చేసి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయమై పిల్లలను విచారించగా, ఇది వాస్తవమని వారు తెలిపారు. మైనర్ బాలిక తల్లి తగు చర్య నిమిత్తం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసును అప్పటి నాతవరం ఎస్సై పి.రమేష్ దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత పోక్సో కోర్టు, విశాఖపట్నం న్యాయమూర్తి శ్రీమతి జి.ఆనందిని ముద్దాయి కి పై తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ అత్యాచారం కేసులో అడిషనల్ పి.పి కరణం కృష్ణ వారి వాదనలు సమర్థిస్తూ పోక్సో కోర్టు ఈ తీర్పును వెల్లడించారని తెలిపారు.

నేటి నుంచి వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారం



విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగు దేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి వచ్చే ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ నుంచి టికెట్ సాధించుకున్న టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగల పూడి అనిత నియోజకవర్గంలోని పాయకరావుపేట మండలంలో సీతారాంపురం గ్రామం నుంచి గురువారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. నక్కపల్లి ఉపమాక దేవస్థానంలో పూజలు అనంతరం ఆమె ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారు. యాదవ కులస్తులు ఎక్కువగా ఉన్న సీతారాంపురం గ్రామం నుంచి ఆ గ్రామ టిడిపి నాయకులు ఉరుకుట్ల వెంకట రమణ ఇంట్లో ఓట్లు అడిగి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. 2014లో వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారాన్ని కూడా ఇదే గ్రామం నుంచి ప్రారంభించారు. అయితే ఎన్నికల్లో నిలిచే ఏ పార్టీ అభ్యర్థి అయినా పాయకరావుపేట మండలంలోని, పాల్మాన్ పేట గ్రామం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించటం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. ఆ గ్రామంలో యాదవ కులస్తులు ఎక్కువగా ఉండ దంతో వారి వద్ద ఓటు అడిగి ఎన్నికల ప్రచార ప్రక్రియ ప్రారంభించడం అభ్యర్థులకు ఆనవాయితీగా వస్తుంది. గతంలో ఎమ్మెల్యేగా గెలుపొం దిన చెంగల వెంకట్రావు కూడా తన ఎన్నికల ప్రచారాన్ని పాల్మాన్ పేటలోని విర్ల వెంకట్రావు కుటుంబం వద్ద నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభి ంచారు. ఇందుకు భిన్నంగా వంగలపూడి అనిత తన ఎన్నికల ప్రచారాన్ని సీతారాం పురం గ్రామం నుంచి ప్రారంభించనున్నారు. 2014 లో ఇదే గ్రామం నుండి పార్టీకి చెందిన ఉరుకుట్ల వెంకటరమణ ఇంటి వద్ద నుండి ఓటు అడిగి ఎన్నికల్లో గెలుపు సాధించి ఎమ్మెల్యే కావడంతో, అదే సెంటిమెంట్‌గా భావించిన వంగలపూడి అనిత పదేళ్ల తర్వాత 2024 ఎన్నికల ప్రచారాన్ని సీతారాం పురం గ్రామం నుండి ప్రారంభించనున్నారు.

స్థానిక భాషల్లో బోధనకై ఎన్‌సిఆర్‌టి ప్రైమర్ల ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విద్యార్థులకు వారి విద్యాభ్యాస ప్రారంభ దశలో స్థానిక భాషలలో బోధనా సామగ్రిని అందించే లక్ష్యంతో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వివిధ భారతీయ భాషలలో 52 ప్రైమర్‌లను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానిక భాషలకు విస్తరించింది. ఈ ప్రైమర్‌ల యొక్క ముఖ్య ఉద్దేశ్యం చదవడం, వ్రాయడంలో భాషా నైపుణ్యాన్ని పెంపొందించడం కంటే ఎక్కువగా ఉంటుంది. కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇటీవల ఈ ప్రైమర్‌లను ప్రారంభించారు. జటాపు, కొండ, కోయలకు సంబంధించిన ప్రైమర్‌లను ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. 17 రాష్ట్రాల్లోని 52 స్థానిక భాషలలో గిరిజన సంఘాలు మాట్లాడే భాషలను కలుపుతూ ప్రైమర్‌ల సృష్టిని చేపట్టింది.

ప్రతిభా పరీక్షలో రవీంద్ర భారతి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం సమీంలో వెల్లంకి గ్రామంలో గల రవీంద్ర భారతి పాఠశాలకుల చెందిన కె.చరణ్ వెంకట దుర్గ సాయి విశేష ప్రతిభ కనబరిచాడు. ఆరవ తరగతి చదువుతున్న చరణ్ సుచిరిండియా సంస్థ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహించిన సర్ సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రతిభా పరీక్షలలో జిల్లాలో ప్రథమ బహుమతి దక్కించుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంగలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా చరన్ వెంకట దుర్గసాయిను పుష్ప గుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - చింతూరు: మండలంలోని తుమ్మల గ్రామంలో జిల్లెడి గుంపు మంచినీటి మోటార్ చెడిపోయి ఏడాది అయిందని సమస్య పరిష్కరించాలని పీఓకు గ్రామస్తులు, సీపీఎం గ్రామ కార్యదర్శి రాజయ్య విన్నవించారు. బుధవారం ఐటిడిఏ దర్బార్‌కు వెళ్లి వినతి అందించారు. మంచినీటి మోటారు రిపేరు చేయించి తమ సమస్యను పరిష్కరించాలని మోటర్లు రిపేరు చేయించి గ్రామస్తులకు మంచినీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోడే, లెనిన్, మొత్తం విజయ్ కుమార్, కూర మహేష్, కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు అట్రాసిటీ కేసులు పెడితే చర్యలు

విశాలాంధ్ర - నర్సీపట్నం: తప్పుడు అట్రాసిటీ కేసులు పెట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని జిల్లా విజిలెన్స్ సెండ్ సభ్యులు రేబాక మధుబాబు, మరువాడ ఈశ్వరరావు, మార్తి అప్పలరాజు అన్నారు. బుధవారం సాయంత్రం నర్సీపట్నం డివిజన్ విజిలెన్స్ కమిటీ మెంబర్ చిట్ల చలపతి అధ్యక్షతన ఇటీవల నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజకీయ నాయకులు ఉచ్చులో పడి దళితులపై దళితులే తిరగబడి ఐక్యత లేకుండా కొట్టుకు చచ్చేలా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మొల్లేటి రమణ తదితరులు పాల్గొన్నారు.

పోషణ అభియాన్‌పై అవగాహన

విశాలాంధ్ర - గంగవరం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ అభియాన్ కార్యక్రమంపై స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టులో బుధవారం అవగాహన నిర్వహించినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి తెలిపారు. లబ్ధిదారులకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడంతో పాటు గర్భిణీలకు సీమంతాలు చేయడం జరుగుతుందన్నారు. న్యూట్రిషన్ స్టాల్స్ ఏర్పాటు చేసి పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీమన్నారాయణ, వైస్ ఎంపీపీ గంగాదేవి, హెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్వేత, మాధురి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, జయలక్ష్మి, ఎమ్మెస్‌కేలు, అంగన్వాడి కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీఓ విస్తృత పర్యటన



విశాలాంధ్ర - హుకుంపేట: అరకు రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. వివిధ పోలింగ్ కేంద్రాలను తని ఖీ చేసి అధికారులకు పలు ఆదేశా లు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండే విధంగా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గడుగుపల్లి, సంతరి, లివిటీ, రాప, దుర్గం, మత్స్య పురం, తురకల మెట్ట, తాడిపట్టు, చీకు మద్దుల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిశీలనకు హుకుంపేట ఎంఈఓ చేల్లయ్య హాజరు కాలేదని ఆయనకు షోకాజ్ నోటిసు జారీ చేయాలని ఏఈఆర్ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కృష్ణారావు, ఏటిడబ్ల్యూఓ రజిని, అగ్రికల్చర్ ఆఫీసర్ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డి సిద్ధార్థకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - ఆనందపురం: విజయనగరం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థ రెడ్డికి విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ళ శివ గణేష్, విశాఖ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు బింగి హరి కిరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్, కొంకి వెంకటేష్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో విశాఖ అభివృద్ధే ధ్యేయం..

రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విజన్ విశాఖే ధ్యేయంగా విశాఖ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన జీవీఎంసీ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనల మేరకు విజన్ విశాఖే ధ్యేయంగా జీవీఎంసీ పరిధిలో అన్ని నియోజకవర్గాలలో సుమారు రూ. 147 కోట్ల వ్యయంతో 423 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. విశాఖ నగరాభివృద్ధికి శ్రీకారం చుట్టిన స్వర్గీయ ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాదు లాంటి నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు ఆనాడే ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ సభ్యులు వైయస్ సుబ్బారెడ్డి ఆలోచనలు, సూచనల మేరకు విశాఖ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, ఉత్తర నియోజకవర్గం సమయ కర్త కేకే రాజు, నగర డిప్యూటీ మేయర్లు జియాని శ్రీధర్, కట్టమూరు సతీష్ తో పాటు, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, జోనల్ కమీషనర్‌లు, కార్యదర్శి నల్లనయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే విజ్ఞానం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం ఉన్నత పాఠశాలలో విశాఖ జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో వసం తోత్సవ నిర్వహించి కార్యక్రమంకి విచ్చేసిన జగన్ మాట్లాడుతూ మంచి క్రమ శిక్షణ తో పాటు వినయ విదేయతలు కనపరుస్తూ చదువుల్లో మందుండే 10 వ తరగతి విద్యార్థిని హాసిని కి తన సొంత నిధులతో ఇల్లాపు వెంకట్ జగన్ 3000 రూ నగదు పురస్కారాన్ని ఆయన చేతులు మీదుగా అందించడం జరిగింది. వసంతోత్సవ కార్యక్రమం లో బాగంగా విద్యార్థినిలు నృత్యాలు చేసి సందడి చేయడం జరిగింది.కుమారి హాసిని చేసిన నృత్యం అందరిని ఆకట్టుకున్నాయి కార్యక్రమం ను ఉద్దేశించి వెంకట్ జగన్ మాట్లా డుతూ మీ ముందు మాట్లాడు తున్న నేను ఒకప్పుడు మీలాంటి విద్యార్థినే అని,నాకు విద్య పట్ల మక్కువ ఎక్కువ మేము చదువుకునే రోజుల్లో మీకు ఉన్నంత విద్యా పథకాలు గాని,మౌళిక సదుపాయాలు గాని లేవని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు విద్యా విధానం లో నూతన సంస్కరణలు తో పలు పథకాలు అమలు చేసారని,ఆయన అందించిన పథకాలు ను సద్వినియోగం చేసుకొని మంచి క్రమశిక్షణ తో బాగా చదివుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పుట్టిన ఊరు కి తల్లిదండ్రులు విద్య నేర్పిన గురువులుకి మంచి పేరు తేవాలని, స్కూల్‌కి అవసర మయ్యే ఏ సహాయం చేయా లన్నా మందుంటానని అలాగే ప్రధానో పాధ్యాయులు వారితో మమేకమై స్కూల్‌కి మంచి కళావేదిక నిర్మాణం చేపడ తానని, 2024 సంలో పదవ తరగతి లో జిల్లా స్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి కి 1లక్ష రూ, మండల స్థాయి కి 10 వేలు రూ,స్కూల్ స్థాయి లో ఒక్కో విద్యా ర్థికి 5వేలు రూ బహుమతి నా సొంత నిధులు తో అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధానో పాధ్యాయులు బి. సన్యాసి రావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్ , గొట్టిపల్లి పంచాయతీ యువజన నాయకుడు బుత్తల రాజేష్, తెల్లాపు గోవింద్, ప్రసాద్ కిశోర్, సాయి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ విశాఖ ఆధ్వర్యంలో గురువారం నుండి బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. ఫిజికల్ డైరెక్టర్ శివరాంకుమార్ పర్యవేక్షణలో జరిగిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్సు మీట్ లో వాలీబాల్, త్రోబాల్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజయం సాధించిన విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస పాత్రుడు, వైస్ ప్రిన్సిపాల్ డా? రమణ, పావని, సుగతూ,, కెజియా, సంతోషి చేతుల మీదుగా మెడల్స్ మరియు సర్టిఫికేట్లును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటువంటి స్పోర్ట్స్ మీట్ ను చింతపల్లిలో నిర్వహించేందుకు సహకరించిన విశాఖ ఎనైకేయు అధికారి జి. మహేశ్వరావుకు తమ కళానాల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమాలు, క్రీడలు యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

11వ వార్డులో లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - నర్సీపట్నం : మున్సిపాలిటీలోని పెద్ద బొడ్డేపల్లి 11వ వార్డు లో బేతిరెడ్డి రత్నం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అర్హులైన ఓ టి ఎస్ మరియు ఒక సెంటు భూమి పొందిన వారికి చైర్ పర్సన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేసారు. దీనిలో భాగంగా వన్ టైం సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ అందించారు. చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేసి చూపించారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపిస్తు న్నట్టు అబద్ధపు మాటలు నమ్మి మోసపోవద్దని, అభివృద్ధి ఎవరు చేశారో ఆలోచించి మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయమని ధైర్యంగా చెప్పిన జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేసి మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. వార్డు కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం మాట్లాడుతూ వార్డుపరంగా ఇంతవరకు చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఏమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో చేశామని సీఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం పథకాల మా సచివాలయం ద్వారా సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు తల్లులు ఖాతాలో వేయడం జరిగిందని ఇదే కాక ఆపదలో ఉన్న అనేక మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని, అలాగే నర్సీపట్నం మున్సిపాలిటీ ట్రాఫిక్ ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని 30 అడుగుల బైపాస్ రోడ్డు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అదికూడా త్వరలోనే ప్రజలకు అంకితం చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టౌన్ అధ్యక్షులు ఏక శివ, తమరన శ్రీను, కౌన్సిలర్ బుల్లి దొర, బ్యాంక్ సొసైటీ చైర్మన్ చిన్నంనాయుడు, కో ఆప్షన్ మెంబెర్ షేక్ రోజా వార్డులోని పెద్దలు, వాలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల భావితరాలకు స్ఫూర్తిప్రదాత
డీఆర్వో కె. మోహన్ కుమార్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : కవయిత్రి ఆతుకూరి మొల్ల దేశం గర్వించదగ్గ మహిళ అని, భావితరాలకు స్ఫూర్తిప్రదాత అని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. తెలుగు భాషలో మొట్ట మొదట కవయిత్రిగా రామాయణ కావ్యాన్ని రాసి ఆమె అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీదేవి ఇతర అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీఆర్వో, బీసీ సంక్షేమ అధికారి మొల్ల జీవిత విశేషాలను తెలిపారు. సరళమైన తెలుగు పదాలతో, వాడుక భాషలో రామాయణ కావ్యం రచించి తెలుగు భాషకు వన్నెతెచ్చిన మహానీయురాలు ఆతుకూరి మొల్ల అని కొనియాడిరి. కార్యక్రమంలో శాలివాహన సంఘం జిల్లా కమిటీ ప్రతినిధులు డి. చిరంజీవి రావు, వి.వి.ఎస్. మూర్తి, వి. రవీంద్రబాబు, వై.వి. రమణయ్య, కె. కనకరావు, రామలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

విశాలాంధ్ర - గంగవరం : ఆర్.బి.ఐ వారి డిపాజిటర్, ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ ద్వారా గంగవరంలో ఉపాధి హామీ కార్మికులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రంపచోడవరం మోడల్ ఏజెన్సీగా బార్నగూడెం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ లు ఆర్థిక విషయాలపై అవగాహన కలిగించారు. గుర్తింపు పొందిన బ్యాంకుల్లో ఖాతాలు నిర్వహించాలని, క్రమమైన పొదుపు చేయడం ద్వారా బ్యాంకులు అందించే సబ్సిడీలు వ్యవసాయ, వ్యక్తిగత, విద్య రుణాలు పొందడమే కాకుండా అనేక దీర్ఘకాలిక, ఉపకాలిక రుణాలు పొందవచ్చును అన్నారు. ఆర్డీలు పొదుపులపై ఎక్కువ వడ్డీ పొందవచ్చునని తక్కువ ప్రీమియంతో భీమా, పెన్షన్ పథకాల్లో చేరడం వల్ల భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవచ్చునన్నారు. బ్యాంకింగ్ ఉపయోగాలు ఆర్థిక మోసాల గురించి అవగాహన కల్పించారు. సమస్యలపై ఫిర్యాదు చేసే విధానం తెలియజేస్తూ అంబుడ్స్ మెన్ గురించి వివరించారు. వేయబడిన ఖాతాలు డెబిట్ కార్డులు బ్రతికించుకోవడం గురించి వివరించారు. క్రొత్త బ్యాంకు ఖాతాలు డెబిట్ కార్డులు గురించి వివరించారు. డిబిసి పథకం ద్వారా నగదు విలువలు మళ్లించడం ఏటీఎం కార్డులు వైద్య ఆరోగ్య బీమా అభా కార్డులు, స్వయం ఉపాధి డ్వాక్రా మహిళలకు ఈ శ్రమ కార్డులు చేయించుకోవడంపై అవగాహన కల్పించారు. బీమా సౌకర్యంపై ఉపయోగాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం కౌన్సిలర్లు విశ్వనాధ్, రమేష్, సర్పంచ్ కలుముల అక్కమ్మ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లు, కార్మికులు పాల్గొన్నారు.

గ్రామకంఠం ఇరిగేషన్ స్థలాలను కాపాడాలని తహశీల్దార్‌కు వినతి



విశాలాంధ్ర - దేవరాపల్లి : దేవరాపల్లి రెవెన్యూ సర్వే నెంబరు 259/2 సచివాలయం 2 ఎదుట గల గ్రామ కంఠంను మరియు హెూల్ సెల్ కాయగూరలు మార్కెట్ వద్ద కోట్లు విలువ చేసే ఇరిగేషన్ స్థలాలను ఆక్రమణ దార్లు నుండి కాపాడాలని బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేస్తు దేవరాపల్లి తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వెంకన్న విలేకర్లతో మాట్లాడుతూ దేవరాపల్లి గ్రామ పంచాయతీ సర్వే నెంబరు 259/2 గ్రామకంఠం మరియు హెూల్ సెల్ కాయగూరలు మార్కెట్ వద్ద గల కోట్లు విలువ చేసే ఇరిగేషన్ స్థలం ను దేవరాపల్లి గ్రామానికి చెందిన అధికారి పార్టీకి చెందిన కొంత మంది పెద్దలు తప్పుడు రికార్డులు సృష్టించి అమ్మకాలు చేపాడుతున్నారని,వీటి అమ్మకానికి రెవెన్యూ అధికారుల పూర్తి సహకారం ఉందని తప్పుడు డాక్ మెంట్లు సృష్టించి పంచాయతీ అనుమతులు పొందడానికి సహకారాన్ని అందించారని తెలిపారు. దీంతో ఆక్రమణ దార్లు బరి తెగించి కట్టాడాలకు సిద్ద మతున్నారని తెలిపారు, ప్రస్తుతం ఈ స్థలాలు వివాదాల్లో ఉన్నాయని దీంతో కొంతకాలం అక్రమణ దార్లు వెనుకకు తగ్గడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు సమీంచడంతో ఉన్నతాధికారులు కళ్ళు గప్పి కట్టడాలకు సిద్ధ పడుతున్నారని దీని వలన ప్రభుత్వ ఆస్తులకు తీవ్రమైన నష్టం కలుగు తుందిని తెలిపారు. వెంటనే కట్టడాలను నిలుపుదల చేసి హెచ్చరిబోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామకంఠలాను ఇరిగేషన్ స్థలాలను కాపాడాలని వినతిపత్రంలో కోరారు, అధికారులు వెంటనే జోక్యం చేసుకొని నిలుపువేయక పోతే న్యాయ స్థానంను ఆశ్రమించ వలసి వస్తుందని అన్నారు.

పేద ముస్లిం కుటుంబాలకు నిత్యాసర సరుకులు వితరణ

విశాలాంధ్ర - చింతూరు : జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చింతూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ ,గొల్ల బజార్, శబరి ఒడ్డు ప్రాంతాల్లో నివసిస్తున్న పేద మధ్యతరగతి కి చెందిన 50 ముస్లిం కుటుంబాలకు 10 కేజీలు బియ్యం కేజీ పంచదార, కేజీ కందిపప్పు , మంచి నూనె లీటర్, ఉప్పు, కారం పసుపు వంటి నిత్యాసర వస్తువులు అందజేయడం జరిగింది. రంజాన్ నెలలో పవిత్ర ఖురాన్ పఠనం తోపాటుగా కఠోరమైన ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో నిత్యాసరాలు ఎంతగానో ఉపయోగపడతాయని భావించి జమాల్ ఖాన్ వితరణ చేయడం జరిగింది. పేద ముస్లిం యువతులకు బురఖాలను కూడా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ మానవాళికి ఆరోగ్యాన్ని ఆనందాన్ని కలగజేసే కొన్ని పండుగలు సందర్భాను సారంగా మనిషి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉపవాస దీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని అలవాట్లు చెడు ఆలోచనలు నుండి తమను తాము కాపాడుకుంటూ ఇతరులకు మంచిని చేకూర్చే సద్భావన కలిగేలా ఉపయోగ పడతాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉంటూ 30 రోజుల ఉపవాస దీక్షను నియమ అ నిబంధనలతో పాటు తోటి వారికి తోచిన సాయం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ ఇంచార్జ్ సయ్యద్ సుభాని, ట్రస్ట్ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్, సిబ్బంది అఖిల్, అజీజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

పగలు ఉక్కపోత...రాత్రుళ్ళు దోమలు మోత...

విశాలాంధ్ర - దేవీపట్నం : వేసవి సమీపిస్తుండటంతో కాలనీ వాసులకు కష్టాలు మొదలయ్యాయి. కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీ లో డ్రైనేజీలలో పేరుకుపోయిన దుర్గంధంతో దోమలు విపరీతంగా ప్రభలి రాత్రుళ్ళు జనాలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పగలు ఉక్కపోతతో రాత్రుళ్ళు దోమల మోతతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దోమలతో దురదలతో కూడిన చర్మ వ్యాధులు విష జ్వరాలు ప్రభలు తున్నాయని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజిలలో పూడికతీత తీయక ఎక్కడక్కడ చెత్తా చెదారం పేరుకుపోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. స్వచ్ఛమైన గోదావరి గాలి పీల్చుకొని అడవుల ప్రకృతి ఆహ్లాదంతో రోగ రహిత బతుకులతో ఉన్న తమను కాలుష్య రక్కసికి తమను అప్పగించారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డ్రైనేజిలంలో పూడికతీత తీయించాలని వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

సత్తెమ్మ తల్లి పండుగకు బండారుకు ఆహ్వానం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 93 వ వార్డు శ్రీనివాస నగర్ ఆరాధ్య దేవత శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి పండుగ మహెూత్సవానికి మాజీమంత్రి టిడిపి సీనియర్ నేత బండారు సత్య నారాయణ మూర్తిని ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఆలయ కమిటీ అధ్య క్షులు గంట కనకరాజు, ప్రధాన కార్యదర్శి బలిరెడ్డి శ్రీనివాసరావు, జనసేన వార్డు మాజీ అధ్యక్షులు వరాహ నరసింహం, 93 వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా తదితరులు బండారును కలిసి ఆహ్వానం పత్రం అందజేసారు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీ సీడీసీ నూతన చైర్మన్‌గా సుంకరి

విశాలాంధ్ర - చీడికాడ : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ సీడీసీ నూతన చైర్మన్‌గా మండలంలోని ఖండివరం గ్రా మానికి చెందిన సుంకరి శ్రీనివాస రావును నియమిస్తూ బంధిత కార్యా లయం నుండి నియామక పత్రాలు వెలువడ్డాయి ఈమేరకు కే.కోటపాడు లోని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును శ్రీనివాసరావు మర్యాదగాపూరం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు రైతులకు అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈకార్యక్రమంలో కోటపాడు ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు పీఏసీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్ వైకాపా గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు.

సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రతిభ పరీక్షలలో విద్యార్థి ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సుచీర్ ఇండియా సంస్థ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో నిర్వహించిన సర్ సివి రామన్ యంగ్ జీని యస్ అవార్డుల ప్రతిభ పరీక్షలలో అనకాపల్లి రవీంద్ర భారతి స్కూల్‌లో ఏడవ తరగతి చదువు తున్న విద్యార్థి డి.శ్రీమన్నారాయణ ఉత్తమ ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ జగదీష్ తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి మొదటి స్థానం దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర భారతి మేనేజ్మెంట్, స్టాఫ్ విద్యార్థిని అభినందించారు.

వీఎంఆర్డీఏ సీఏఓగా హరిప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ : వీఎంఆర్డీఏ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా వై. హరిప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర ఇన్చార్జి సీఏఓగా వ్యవహరిస్తున్నారు. గత సీఏఓ నిర్మలమ్మ బదిలీ తరువాత చాలా కాలానికి సీఏఓ నియామకం జరిగింది. హరి ప్రసాద్ ఇంతకు ముందు వీఎంఆర్డీఏ లోనే సీఈఓగా పని చేశారు. ప్రస్తుతం కాకినాడ కార్పొరేషన్ లో సీఏఓగా పనిచేస్తున్న ఆయన్ని వీఎంఆర్డీఏ కి ప్రభుత్వం బదిలీ చేసింది.

మహిళల పురాభివృద్ధి దేశ అభివృద్ధికి మూలం
పోర్టు ఛైర్మన్ డాక్టర్ అంగముత్తు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం పోర్టు అధారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పోర్టు సాంబమూర్తి ఏసీ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పోర్టు చైర్ పర్సన్ డాక్టర్ ఎం అంగముత్తు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ శ్రీమతి రోషిని అపరంజి కోరటి ప్రత్యేక అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆధునికరించిన సాంబమూర్తి ఆడిటోరియంను చైర్ పర్సన్ ప్రారంభించారు. మహిళా దినోత్సవం లో భాగంగా విశాఖపట్నం పోర్టు అధారిటీ మహిళా ఉద్యోగులు పలు కార్యక్రమాలను నిర్వహించారు. అతిధుల జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. పోర్టు స్కూలు చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. త్వరలో పదవీ విరమణ చేయనున్న మహిళా ఉద్యోగినులను పోర్టు చైర్ పర్సన్ సన్మానించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోర్టులో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన ఉద్యోగినులకు చైర్ పర్సన్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. జీవితంలో అన్ని విభాగాలలో మార్పు వస్తోందని, మహిళల పురోభివృద్ధి దేశ పురోభివృద్ధి అని చైర్ పర్సన్ అన్నారు. పోర్టులో మంచి పని వాతావరణం ఏర్పాటు చేయటంలో మహిళా ఉద్యోగులు కృషిని చైర్ పర్సన్ ప్రశంసించారు. భవిష్యత్తులో పోర్టులో మహిళా ఉద్యోగుల సంఖ్య మరింత పెరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దుబే, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పిఎస్ ఎల్ స్వామి మరియు ఉన్నతాధికారులు మహిళ ఉద్యోగినిలు పాల్గొన్నారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు అందజేశారు.

బీజేపీ అరకు పార్లమెంట్ అభ్యర్థిగా కురుస పార్వతమ్మ!!

విశాలాంధ్ర - అరకులోయ : బీజేపీ అరకు పార్లమెంట్ అభ్యర్థి గా బీజేపీ నాయకురాలు శ్రీ మతి కురుస పార్వతమ్మ పేరు వినిపిస్తుంది, వీరి సోదరుడు కురుస బొజ్జయ్య గిరిజన ప్రాంతంలో బీజేపీ పార్టీ ని బలోపేతం చెయ్యటానికి చివరి వరకు విశేషా ప్రయత్నం చేసారు, కురుస పార్వతమ్మ ఉద్యోగ జీవితంలో వున్నప్పటికి అప్పటి నుండే తన వేతనం లో కొంత బీజేపీ పార్టీ అభివృద్ధికి తన సోదరులు బొజ్జయ్య కు అందించేవారు, అదే అలవాటు ని ఆయన మరణంతరం కూడ కొనసాగించి బీజేపీ పార్టీ కార్యక్రమాలకు తన వంతు సహాయం చేసేవారు, అలాగే గిరిజన సహకార సంస్థ లో ఉద్యోగం లో భాగంగా అరకు పార్లమెంట్ పరిధిలోని. రంపచోడవరం, పార్వతిపురం, పాల కొండ ప్రాంతాల్లో పనిచెయ్యడం తో ఆ పరిచయాలు కూడ పార్వతమ్మ గెలుపు కు ఉపయోగ పడుతుందనేది రాజకీయ విశ్లేషకుల భావన, అంతే కాకుండా కురుస పార్వతమ్మకు పొత్తులో భాగంగా పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే గనక విజయం తధ్యమని బావిస్తున్నారు, పార్వతమ్మ సామాజిక వర్గం కమ్మర తో పాటు ఆమె భర్త మినుముల రామారావు భగత సామజిక వర్గం ఓట్లు కూడ ఆమె కు కలిసి వచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి,ఇవే కాక టీడీపీ, జనసేన నాయకులతోను కార్యకర్తలతోను మంచి పరిచయాలు ఆమెకు వున్నాయి, బీజేపీ పార్టీ ఆమెకు అండగా వుంది, అలాగే గిరిజన ప్రాంత ప్రజలకు వివిధ సేవలు అందిస్తూన్న వనవాసి కళ్యాణ్ ఆశ్రమం పెద్దల ఆశీర్వాదాలు సైతం పార్వతమ్మ కు మెండుగా వున్నాయి,ఇప్పటికే బోగస్ గిరిజనులకు ఏంపి టికెట్ కేటాయిస్తే ఓడించి తిరుతామని పలు గిరిజన సంఘాలు బహిరంగ ప్రకటన చేస్తున్నా విషయం విధితమే, అన్నీ ప్రాంతాల్లో పర్యటించిన కురుస పార్వతమ్మ కు గిరిజన ప్రజల కష్ట నష్టాలు, సాధక బాధలు అన్నీ తెలిసు, కాబట్టి కురుస పార్వతమ్మ కు ఏంపీ టికెట్ ఇస్తే గెలుపు స్పష్టంగా కనిపిస్తుంది, స్వచ్ఛమైన గిరిజనులే పార్లమెంట్ లో అడుగు పెట్టి ప్రజా సమస్య లు పరిష్కరించాలనే ప్రజల కోరిక నెరవేరుతుంది.

పదోతరగతి పరీక్షల కోసం ఆర్టీసీ ఏర్పాట్లపై రాష్ట బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఈ నెల 18 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదోతరగతి పరీక్షల్లో భాగంగా విద్యార్థులకు విశాఖ జిల్లాలో ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారో తెలుసుకునేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం ఆర్టీసీ,జిల్లా బాలల సంరక్షణ విభాగం,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,విద్యా శాఖాధికారులుతో బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో గల రీజినల్ మేనేజర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష నిర్వహించిన సీతారాం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ.అప్పలరాజు నుండి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు వ్రాయనున్న ఎంత మంది ఆర్టీసీ బస్ ల ద్వారా సంభందిత పరీక్ష కేంద్రాలకు వెళ్ళొచ్చన్న ముందస్తు ప్రణాళికల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఏ ఒక్క విద్యార్థి ఆర్టీసీ బస్ ల వల్ల పరీక్షలు వ్రాయలేక పోయారన్న ఫిర్యాదులు అందకుండా పటిష్ట వంతమైన ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిందేనని ఇప్పటికే తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి గౌరీ శంకర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మి,పి.ఓ.ఐ.సి.రమేష్, స్త్రీ,శిశు, సంక్షేమ శాఖ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి, ఆర్టీసీ అధికారులు జె.తిరుపతి, జి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వైసీపీ అసంతృప్తి నేతలు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలో వైసీపీ అసంతృప్తి నాయకులు, కార్య కర్తలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఇటీవల రాచపల్లి కామేశ్వరమ్మ గుడి వద్ద సమావేశమైన వైసీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు అడిగర్ల శ్రీనివాసరావు, వైసీపీ సీని యర్ నాయకుడు రుత్తల జమీందార్ బుధవారం మాజీ మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ సమక్షంలో టీడీపీలో చేరడానికి స్థానిక టీడీపీ నాయకులతో చర్చలు జరిపారు. వీరిద్దరు టీడీపీలోకి చేరితే రాచపల్లి, ఎరకన్నపాలెం, ధర్మవరం, వెంకయ్యపాలెం, చినరాచపల్లి గ్రామాల్లో వైసీపీకి గట్టి దెబ్బ తగులుతుందని పలువురు భావిస్తున్నారు.ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు జోగుపాత్రుడు మాట్లాడుతూ త్వరలో నే మాకవరపాలెం మండలం లో జరిగే శంఖరావం కార్యక్రమంలో టీడీపీ కండువా లు వేసి పార్టీ లోకి ఆహ్వానిస్థామని తెలిపారు.

విశాఖ విమానాశ్రయం సలహా మండలి సభ్యునిగా జీలకర్ర నాగేంద్ర

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం విమానాశ్రయం సలహా మండలి సభ్యునిగా జీలకర్ర నాగేంద్రను నియమిస్తూ విశాఖపట్నం విమానాశ్రయం డైరెక్టర్ యస్.రాజారెడ్డి ఆదేశాలు జారీచేశారు. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ గారి సిఫార్సు మేరకు తనను విమానాశ్రయం సలహా మండలి సభ్యునిగా నియమించినట్టు జీలకర్ర నాగేంద్ర తెలిపారు. జీలకర్ర నాగేంద్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి విద్యార్థి విభాగం విశాఖ పట్నం జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవాలందించారు. ఈ సందర్భంగా జీలకర్ర నాగేంద్ర మాట్లాడుతూ విశాఖ పట్నం విమానాశ్రయం అభివృద్ధికి తాను అన్ని విధాలా కృషి చేస్తానని, తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బా రెడ్డికి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణకి, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డికి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

గవరపాలెంలో కాలువలు ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ.జోన్ -8 పరిధిలోని 95వ వార్డు గవరపాలెం రైల్వే అథారిటీస్ నందు 36.18 లక్షలతో నిర్మించిన భారీ డ్రైనేజ్ ను అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బీశెట్టి వెంకట సత్యవతి, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు, పెందుర్తి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ అన్నంరెడ్డి అజయ్ రాజ్ చేతులు మీదుగా బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమలత, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళ్ళ దేవి వెంకట గంగాధర్ (పెద్ద), దాడి అర్జున్,పులమరశెట్టి లక్ష్మణ్,కాళ్ళ సురేష్,పీడీవి ప్రసాద్, బొడ్డేటి జగదీష్, సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, బొడ్డు దేముడుబాబు, దువ్వి అప్పారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి గుడి ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలం లచ్చన్న పాలెం పంచాయితీ దాలంపేట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడిని బుధవారం ప్రారంభించిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్.ఈ కార్యక్రమంలోఎంపీపీ సత్యనారాయణ, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వాసు వైయస్సార్ సీనియర్ నాయకులు భద్రాచలం లచ్చన్న పాలెం మాజీ సర్పంచ్ పోతల వెంకినాయుడు పాల్గొన్నారు.